# Lesson Plan/ Unit plan

1.తరగతి: 7 2.విషయం: సాంఘిక శాస్త్రం 3.పాఠం పేరు :ఫ్యాక్టరీలో ఉత్పత్తి – కాగితపు పరిశ్రమ

2. కావలసిన పీరియడ్ల సంఖ్య : 5 3. విద్యాప్రమాణాల ప్రకారం లక్ష్యాలు :

1.విషయావగాహన:

- ప్యాక్టరీ, ఉత్పత్తి, ముడిసరుకులు గురించి తెలుసుకొంటారు.
- కాగితం తయారీ ప్రక్రియను గురించి తెలుసుకొంటారు.
- కార్మికులు, శాశ్వతకార్మికులు, దినసరికార్మికులు, వారిప్రయోజనములు గురించి తెలుసుకుంటారు.
- కాగితం తయారుచేయడానికి కావలపిన ముడిసరుకు, అవి ఏ ప్రాంతంలో ఉన్నది, అమ్మకాల గురించి అవగాహణ చేసుకొంటాడు.

  కాలుష్యం గురించి అవగాహణ చేసుకొంటారు.

2. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం:

- కాగితం తయారీ ప్రక్రియను వివరిస్తారు.
- కాగితం పరిశ్రమలు మన ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఉన్నవి తెలియ చేస్తారు.
- దినసరి కార్మికులు, శాశ్వత కార్మికుల గురించి వివరిస్తారు.
- పర్యావరణ కాలుష్యాన్ని గురించి వ్యాఖ్యానిస్తారు.

3. సమాచార నైపుణ్యాలు:

- ఆంధ్రప్రదేశ్‌లో గల కాగితపు మిల్లుల వివరాలు సేకరిస్తారు.
- దినసరి కూలీలు, శాశ్వత కూలీల మధ్యగల వ్యత్యాసాల గురించి వివరాలను సేకరిస్తారు.

4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన:

- వారి గ్రామంలో ఉండే దినసరి, శాశ్వత కూలీల జీవన సమస్యల గురించి తెలియచేయగలుగుతారు.
- పరిశ్రమలకు, చేతివృత్తుల వారి ఉత్పత్తి ముడిసరుకులు, అమ్మకాల గురించి విశ్లేషించగలరు.
- కాగితానికి బదులుగా దేన్ని ఉపయోగించాలో ఆలోచిస్తారు.

5. పటనైపుణ్యాలు:

- ఆంధ్రప్రదేశ్ నందు కాగితపు పరిశ్రమలు గల ప్రాంతాలను గుర్తిస్తారు.
- ఫ్యాక్టరీ చిత్రాన్ని గీస్తారు.

6. ప్రశంశ సున్నితత్వం:

- మనం నిత్యం ఉపయోగించే కాగితం గురించి తెలుసుకొని తయారీ కార్మికులను ప్రశంసిస్తారు.
- ఈ పరిశ్రమ ఆగిపోతే ఆకార్మికుల జీవితాలపై పడే ప్రభావం గురించి ఆలోచిస్తాడు.
- వాతావరణకాలుష్యానికి ఏమి చేయాలో సూచిస్తారు.

భావనల అవగాహన వివరణ చర్చ

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | సామాగ్రి |
|---|---|---|---|
| 1 | కాగితపు పరిశ్రమ-ముడి పదార్థాలు, కనుమరుగవుతున్న వెదురు, | కృత్యం, క్షేత్రపరిశీలన, చర్చ | చిత్రాలు, వీడియో |
| 2 | కాగితం తయారీ ప్రక్రియ | కృత్యం, క్షేత్రపరిశీలన, చర్చ | చిత్రాలు, చింత పిక్కల గుజ్జు |
| 3 | పనిగంటలు – షిఫ్టులు, కాగితం అమ్మకాలు | కృత్యం, చర్చ | చిత్రాలు, ఇంటర్వ్యూ |
| 4 | కాగితం పరిశ్రమలో పని | కృత్యం, చర్చ | చిత్రాలు, ఇంటర్వ్యూ |
| 5 | కాగితం పరిశ్రమ ఎవరి సొంతం | కృత్యం, చర్చ | చిత్రాలు, సందర్శన |

## టీచర్ నోట్స్

పాఠ్యాంశమునకు సంబందించిన, అదనపు సమాచారాన్ని, సేకరించిన సమాచారాన్ని ఇక్కడ వ్రాయాలి

## ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు

- పిల్లలకు సాధ్యమైనంత ఎక్కువమందికి అవగాహన కల్పించాను, వీడియో చిత్రాన్ని చూసి పిల్లలు బాగా స్పందించారు. ప్రాజెక్టు పని చేయడానికి ఉత్సాహం చూపారు. కొంతమంది పిల్లలకు వారిలోని భావాలను

చెప్పగలుగుతున్నారు కాని రాయలేక పోతున్నారు. ఉదా: రాజు,రాజ,రాము.సోము వీరికి, వారిలో ఉన్న ఊహలను ఎలా రాయాలో నేర్పడానికి ప్రయత్నిస్తాను.